# సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా

మెదటిపేజీ తరువాయి

ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్ళుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా




అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ. 22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

# ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు

మెదటిపేజీ తరువాయి

తీసుకోవాలని సీఎం ఆదేశం ఇచ్చారు. ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం చెప్పారు. గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి రిపోర్ట్ అందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి.. స్పెషల్ డ్రైవ్ గా తీసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ శాంతికుమారి, మంత్రి సీతక్క తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే

మెదటిపేజీ తరువాయి

చూపించాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేకపోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై, కేసీఆర్ కుటుంబ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరు కొనసాగిస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు.

# పోలీసులకు సంక్రాంతి కానుక

మెదటిపేజీ తరువాయి

డిజిపి జితేందర్ ఆదేశాలతో ప్రమోషన్లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ పూర్తి చేసిన రోజునే ప్రమోషన్స్ ఇవ్వడంతో సిబ్బందిలో ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో పోలీస్ డిపార్ట్ మెంట్ ను పెద్దగా పట్టించుకోలేదు. కానిస్టేబుళ్ల ప్రమోషన్స్ ను నిర్లక్ష్యం చేసింది. కోర్టుల్లో కేసులున్నాయంటూ ప్రమోషన్లు ఆపేసింది. ఇతర డిపార్టమెంట్లలో తమతో పాటు జాయిన్ వారు పెద్ద పొజిషన్‌లో ఉండగా.. తాము మాత్రం ఎక్కడికక్కడే మిగిలిపోవాల్సి వచ్చిందని కానిస్టేబుల్స్ బాధ పడేవారు. ఈ క్రమంలో 187 మందికి ప్రమోషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

# టిక్కెట్ల పెంపునకు ఓకే.. స్పెషల్ షోలకు మాత్రం నో

## - హైకోర్టు ఆదేశాలతో ఆదేశాలు సవరించిన ప్రభుత్వం

అమరావతి,ప్రజాక్షేత్రం

సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచడానికి తెలుగు సినిమాలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' థియేటర్‌లో సందడి చేస్తుండగా, బాలకృష్ణ 'డాకు మహారాజ్' జనక్రాంతికి వస్తున్నాం' జనవరి 14న విడుదల కానున్నాయి. ఈ క్రమంలో అదనపు షోలపై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. హైకోర్టు తీర్పు ఆధారంగా ఈ మేరకు మెమో విడుదల చేసింది. 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్' సినిమా టికెట్ ధరల పెంపు, అదనపు షోలకు సంబంధించి వివరణ ఇచ్చింది. ఈ నెల 4న ఇచ్చిన మెమో కేవలం టికెట్ ధరలకు సంబంధించింది మాత్రమేనని స్పష్టం చేసింది. సరైన పోలీసు భద్రత లేకుండా థియేటర్లకు వచ్చే జనాన్ని నియంత్రించటం కష్టమని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొన్న సంగతి తెలిసిందే. దీంతో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు అర్ధరాత్రి 1 గంట, తెల్లవారుజామున 4 గంటలకు అదనపు షోలకు అనుమతి నిరాకరించింది. ఉత్తర్వుల ప్రకారం 10 రోజుల పాటు రోజుకు 5 షోలకు మించకుండా ప్రదర్శించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఐదు ప్రదర్శనల్లోనే ఒకటి బెనిఫిట్ షోగా నిర్వహించుకోవచ్చని తెలిపింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, నగర పోలీసు కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. తాజాగా జారీ చేసిన మెమోతో ఇటు 'గేమ్ ఛేంజర్', అటు 'డాకు మహారాజ్'తో పాటు, 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలకు ఉదయం 4గంటల షో ప్రదర్శించడానికి అనుమతి లేదు. అంటే ఆరో షో రద్దయినట్లే. జనవరి 12న విడుదల కానున్న 'డాకు మహారాజ్' ఏపీలో కొన్ని చోట్ల ఉదయం 4గంటల షోకు టికెట్లు బుక్‌మై షోలో అందుబాటులో ఉంచారు. మరి ఆ షోల పరిస్థితి ఏంటనేది ప్రస్తుతం ప్రశ్నార్థకం. తాజా ఉత్తర్వుల ప్రకారం ఐదు షోలను మాత్రమే ప్రదర్శించనున్నారు. తాజా నిర్ణయం సంక్రాంతి సినిమాల వసూళ్లపై కచ్చితంగా ప్రభావం పడుతుందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

## - తెలంగాణకు రూ.3,637, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం

దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం రూ. 1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ. 3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది.

కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

# ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ దూకుడు

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

ఏమీ లేవని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి వివరించినట్లు సమాచారం. ఒకవైపు మంత్రి కేటీఆర్.. మరోవైపు పైఅధికారి ఒత్తిడి వల్లే రూ. 55 కోట్లకు సంబంధించి తాను ప్రొసీడింగ్స్ చేసినట్లు బీఎల్ఎల్ రెడ్డి విచారణలో చెప్పారు. నగదు బదిలీ చేస్తే భవిష్యత్తులో ఇరుక్కుపోతామని తనకు ముందే తెలుసని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అయినా అప్పటి పరిస్థితుల వల్లే నిబంధనలకు విరుద్ధంగా ముందుకు వెళ్లాల్సి వచ్చినట్లు చెప్పినట్లు సమాచారం. తాను ఏసీబీ విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఈడీ అడిగిన ప్రశ్నలనే మీరూ అడుగుతున్నారని ఏసీబీ అధికారులకు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈడీ అడిగిన ప్రశ్నలన్నిటికీ తాను సమాధానం ఇచ్చానని, ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

# లుచ్చా పనులు చేసిందే కేటీఆర్

## - అప్పనంగా 55 కోట్లు దారి మళ్లించాడు
## - కేటీఆర్ తీరుపై మండిపడ్డ రామ్మోహన్‌రెడ్డి



హైదరాబాద్,ప్రజాక్షేత్రం

మాజీ మంత్రి కేటీఆర్ తీరు జబర్దస్త్ కామిడీ షో లా కనిపిస్తోందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏసీబీ విచారణకు వెళ్తూ భయంగా నటించారని.. విచారణ తర్వాత బయటకు వచ్చిన కేటీఆర్‌ను స్వాతంత్ర సమర యోధుడు అయినట్లు పార్టీ శ్రేణులు స్వాగతం పలికారన్నారు. పేద ప్రజల కష్టార్జితం రూ. 55 కోట్లు విదేశీ కంపనీకి అప్పగించి లుచ్చా పని చేసింది కేటీఆర్ అంటూ విరుచుకుపడ్డారు. అబద్దాల హరీష్ రావును ఎవరు నమ్మే పరిస్తితిలో లేరన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా కేటీఆర్ మాట్లాడవద్దని హెచ్చరించారు. కేటీఆర్ జైలుకు వెళ్లడం.. చిప్పకూడు తినడం ఖాయమని స్పష్టం చేశారు. ఒకసారి విచారణకు పిలిచి అరెస్టు చేయరని.. కవిత విచారణలో కూడా అదే జరిగిందన్నారు. విచారణలో ప్రభుత్వం తలదూర్చదని.. చట్టం తనపని తాను చేసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కనకపు సింహాస నమైన సీఎం కుర్చీ మీద ఒక్కరోజులో రేవంత్ రెడ్డి కూర్చోలేదన్నారు. అంచలంచెలుగా ఎదిగి అధిష్టానం నిర్ణయంతో సీఎం అయ్యారని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని అన్నారు. ధనిక రాష్టాన్ని టీఆర్ఎస్‌కు తాము ఇచ్చామని.. కానీ ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేదని విమర్శించారు. రెండు లక్షల రైతు రుణమాఫీని ఆరునెలల్లో తమ ప్రభుత్వం చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు కూడా త్వరలో వేయబోతున్నామన్నారు. పారిశుధ్య కార్మికులకు గ్రీన్ ఛానెల్ ద్వారా జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నా మన్నారు. డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వబోతు న్నామని చెప్పారు. ఆ కార్డు ప్రతీ పథకానికి ఉపయోగపడ నుందని తెలిపారు.

# అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా?

## - ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా ప్రత్యేక పరిమితులా
## - గేమ్‌ఛేంజర్ టిక్కెట్ ధరల పెంపు, షోలపై హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ప్రజాక్షేత్రం

గేమ్ చేంజర్ సినిమా అదనపు షోలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వడంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం తీరు చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందన్నారు. ఇదే అంశంపై ట్విట్టర్ వేదికగా స్పందించిన హరీష్ రావు.. 'ఒక మహిళ మృతి చెందారు. ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రెడ్డి.. రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు' అంటూ విమర్శలు గుప్పించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా? అని హరీష్ రావు ప్రకటించారు. అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోస్‌కి అనుమతి ఇవ్వడం సభను అవమానించడమేనని అన్నారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతామని హరీష్ రావు ప్రకటించారు. మాట తప్పం, మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్ల పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ది చేకూర్చేందుకు ఈ



నిర్ణయం తీసుకున్నారు? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రకటించారు.'గతంలో మీరు బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వడం వల్లే ఒక మహిళ మృతి చెందారు. మరో పసివాడు ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ పాపం మీ ప్రభుత్వానిదే కదా రేవంత్ రెడ్డి. ఆ దురదృష్ట ఘటనను మరిచిపోకముందే ఎందుకు ఈ యూ టర్న్ తీసుకున్నారు. దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి' అని హరీష్ రావు ప్రశ్నించారు.

# గోషామహల్‌లో చాక్నావాడికి నాలా కుంగుబాటు

## - దిగబడిపోయిన భారీ క్రషర్ వాహనం

హైదరాబాద్,ప్రజాక్షేత్రం

హైదరాబాద్ నగరంలోని గోషామహల్ ప్రాంతంలో మరోమారు నాలు కుంగి అందులో భారీ వాహనం పడిపోయింది. ఈ ప్రాంతంలో వరుసగా రోడ్డు కుంగుబాటుకు గురవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో నడిచి వెళ్లాలంటేనే ప్రజలు వణికిపోయే పరిస్థితి.. ఎక్కడ రోడ్డు కుంగుబాటుకు గురవుతుందో.. ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయపడిపోతున్నారు. తాజాగా శుక్రవారం కూడా భారీ శబ్దంతో రోడ్డు కుంగిపోయింది. దీంతో ప్రజలు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. గోషామహల్‌లో చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురైంది. దారుసలామ్ రోడ్డు నుంచి చాక్నావాడికి వెళ్లే రోడ్డులో ప్లైవుడ్ దుకాణాల ముందు నాలా కుంగింది. గతంలో కుంగిన నాలా పనులు కొనసాగుతుండగా ప్రక్కనే ఉన్న మరో నాలా కుంగుబాటుకు గురైంది. ఈ సమయంలో నాలాపై ఉన్న క్రషర్ లారీ అందులో పడిపోయింది. దాదాపు పది అడుగుల లోతులో భారీ ట్రక్కు దిగబడిపోయింది. అయితే ట్రక్కులో ఉన్న లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికే చాక్నావాడికి నాలా కుంగుబాటుకు గురవడం ఇది మూడో సారిగా చెప్పుకోవచ్చు. అయితే ప్రతీసారి ఇలా నాలా కుంగుబాటుకు గురవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతిపురాతనమైన నాలా




కావడంతో కుంగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. నాలా మొత్తాన్ని పునరుద్దరించాలని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇలా వరుసగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ప్రతీసారి నాలా కుంగడంతో ఆ ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని చెబుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నాలా పునరుద్దరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాగా గత ఏడాది అక్టోబర్‌లో చాక్నివాడికి వెళ్లే మార్గంలో భారీగా రోడ్డు కుంగింది. ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అంతుకు ముందు 2022లో కూడా ఇదే ప్రాంతంలో నాలా కుంగింది. భారీ శబ్దంతో నాలా కుంగడంతో భూకంపం వచ్చిందేమో అని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో పదుల సంఖ్యలో వాహనాలు అందులో పడిపోయాయి. అలాగే సంత జరుగుతుండటంతో కూరగాయల బండ్లు కూడా గుంతలో పడిపోయాయి.

## ఉత్తర ద్వారంలో సింహాద్రి నాథుడు వైకుంఠనాథుడిగా భక్తులకు దర్శనం

- మూడు కోట్ల మంది దేవతలును దర్శించుకున్నంత పుణ్య ఫలం
- అప్పన్న మహిమాన్వితుడు గంట్ల



**సింహాచలం జనవరి 10(ప్రజాక్షేత్రం):**

దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏటా సాంప్రదాయ బద్ధంగా, శాస్త్రోక్త ముగా నిర్వహించచే ఈ ఉత్సవాన్ని,ఈ ఏడాది కూడా అంగ రంగ వైభవంగా జరిపించారు.ఉత్తర ద్వారంలో కొలువున్న సింహాద్రినాథుడు వైకుంఠనాథుడిగా దర్శన మీయడంతో భక్తులు పరవశించారు.సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వారము లో కొలువున్న సింహాద్రినాధుడుని దర్శించుకుంటే సాక్షాత్తు వైకుంఠము లోని మూడు కోట్ల మంది దేవతలను దర్శించుకున్నంత పుణ్యఫలం లభిస్తుందని పురాణ ఇతిహాస కథనాలు చెబుతున్నట్లు శ్రీనుబాబు వివరించారు. ఉత్సవము సందర్భంగా సింహాచలం దేవస్థానం వర్గాలు చేసిన ఏర్పాట్లు భక్తుల ప్రసంసలు పొందాయి... కొండ దిగువన శ్రీ వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారము లో ఆశీనులు చేయగా పెద్ద ఎత్తున భక్తులు స్వామిని దర్శించుకోవడం జరిగింది అని గంట్ల శ్రీను బాబు తెలిపారు..

## నంద్యాలలో ఘనంగా.. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నంద్యాల,జనవరి 10 (ప్రజాక్షేత్రం):**

నంద్యాలలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయం లో నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ దాల్మిల్ అమీర్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించి,కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా హాజరయ్యారు.ఈ సందర్భంగాఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ.. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు,ఆయురారోగ్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సామాజిక సేవ,రాజకీయ రంగంలో గొప్ప వ్యక్తిగా అందరికీ ఆదర్శనీయుడుగా స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని కొనియాడారు.స్వశక్తితో ఉన్నత స్థానాన్ని అధిరోహించారని,అలాగే రాజకీయ రంగంలో ఎందరికో ఆదర్శప్రాయుడిగా గెలిచారని అన్నారు.రాష్ట్ర రాజకీయ రంగంలో తనదైన ముద్రను వేసుకున్న నేత అని పేర్కొన్నారు.విలువలతో కూడిన రాజకీయానికి శిల్ప మోహన్ రెడ్డి చిరునామాగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి,నంద్యాల డిస్ట్రిక్ట్ వైఎస్ఆర్సీపీ జనరల్ సెక్రెటరీ ఆర్గనైజర్స్ దేవనగర్ బాషా, హరి,వైయస్సార్ జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్,వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షుడు రసూల్ ఆజాద్,వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా మున్సిపల్ లివింగ్ ప్రెసిడెంట్ టివై శివయ్య, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ టీవీ రమణ,వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ మేష చంద్రశేఖర్ ,షాదిక్ బాషా, కృష్ణమోహన్, విజయభాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, సమ్మద్,కలాం భాష, ఆరిఫ్ నాయక్ ,కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం , సలాం ముల్ల,వైసిపి నాయకులు నెరవాటి సత్యనారాయణ, సుబ్బ లక్ష్మయ్య, కృష్ణారెడ్డి,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- నగలు ధరించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.
- గాలిపటాలు ఎగరేసే సమయంలో చైనా మాంజా వినియోగించోద్దని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి వెల్లడి.



**పెద్దేముల్ జనవరి 11(ప్రజాక్షేత్రం):**

సంక్రాంతి పండుగ వేళలో ప్రజల ప్రమాదంగా ఉండాలని పెద్దేముల్ ఎస్సై శ్రీధర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సంక్రాంతి పండుగ సమయం లో ఊర్లలోకి వెళ్ళేటప్పుడు పక్కింటి వారికి సమాచారం అందించాలని, అదే విధంగా పోలీసులకు కూడా తప్పకుండా తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా విలువైన నగలు, ఆభరణాలను భద్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. పండుగ పర్వదినాన ఇండ్ల ముందు ముగ్గులు వేసే క్రమంలో మహిళలు నగలు ధరించరాదని వెల్లడించారు. ముఖ్యంగా ఒంటరిగా ముగ్గులు వేయకుండా, తోడు ఉండే విధంగా చూసుకోవాలని వారు తెలిపారు. ఎందుకంటే పట్టపగలే దొంగతనాలకు పాల్పడుతున్నారని తద్వారా దొంగల నుండి ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఉంటుందని స్పష్టికరించారు. ఈ క్రమంలో పండుగ దినాన గాలిపటాలు ఎగురవేసే పిల్లలు, పెద్దలు చైనా మాంజా ఉపయోగించరాదని ఆయన అన్నారు. అనవసరంగా కొద్దిపాటి సంతోషం కోసం వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.

# అద్భుత మహిళలు నినాదంతో ప్రపంచ యాత్రకు సిద్ధమైన సాహసీకుడు భరద్వాజ్ దయల

- విశాఖ నుంచి మార్చి 8న ప్రారంభం

**విశాఖపట్నం,జనవరి 10(ప్రజాక్షేత్రం):**

మహా విశాఖ నగరానికి చెందిన సాహసీకుడు భరద్వాజ్ దయాల మరోసారి ప్రపంచ యాత్రకు సిద్ధమయ్యారు. మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖ నగరం నుండి ప్రపంచ యాత్రకు భరద్వాజ్ బయలుదేరుతున్నారు.10 లక్షల అద్భుతమైన మహిళలు అనే నినాదంతో తన యాత్రను ప్రారంభిస్తున్నారు. ప్రపంచంలోని ఏడు ఖండాలు, 195 దేశాలలో ఆయన పర్యటిస్తారు.ఈ పర్యటనలో పది లక్షల అద్భుతమైన మహిళల ఫోటోలను చిత్రీకరిస్తారు.ఆ ఫోటోలు ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మహిళలు స్థితి గతులను తెలియజేసే ప్రయత్నం ఆయన చేపట్టారు.ప్రపంచంలో సగం ఉన్న మహిళలు ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారు. అదే సందర్భంలో ఎన్నో ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నారు.ఈ అంశాలను ఫోటోల ద్వారా ప్రపంచానికి తెలియజేసేందుకు భరద్వాజ్ ఈ యాత్రను చేపట్టారు.స్వతహాగా సినిమాటోగ్రాఫర్ అయిన భరద్వాజ్ ఐటీ రంగంలో లో కూడా ఉన్నారు.2004లో మోటర్ సైకిల్ మీద భారతీయ చేసిన భరద్వాజ్ 2006లో ప్రపంచ యాత్ర చేశారు. ప్రపంచ యాత్రలో ఐదు ఖండాలు 16 దేశాల మీదుగా 47 వేల కిలోమీటర్లు ప్రయాణం చేశారు.భారత యాత్ర రహదారి భద్రత గురించి చేస్తే,ప్రపంచ యాత్ర ప్రజలను చైతన్య పరుస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలంటే మన యాత్ర నిర్వహించారు. తాజాగా మహిళా శక్తి గురించి ప్రపంచానికి తెలియజేసేందుకు ఈ యాత్రకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో ఉన్న మహిళలను ఒక తాటి మీదకు తీసుకువచ్చేందుకు తన ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని, స్ఫూర్తి నింపుతుందని భరద్వాజ దయాల ఆశ భావం వ్యక్తం చేశారు.ఈ మేరకు వీ. జే .ఎఫ్. ప్రెస్ క్లబ్ లో శుక్రవారం పాత్రికేయులు సమావేశంలో తన పర్యటన వివరాలను వెల్లడించారు.ఒక్కొక్క దేశంలో అవసరమైన మేరకు సమయాన్ని కేటాయించి, అక్కడ మహిళలను కలుసుకొని వారి స్థితిగతులు, ఆర్థిక పరిస్థితి,



కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు గురించి తెలుసుకొని అందుకు అనువైన ఫోటోలు తీసుకుంటారు.మిలియన్ అమేజింగ్ ఉమెన్ పేరుతో చేపట్టిన ఈ సాహస యాత్ర విజయవంతంకావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సొంత గడ్డ విశాఖ నుంచి ప్రపంచ యాత్ర మొదలు పెడుతున్నట్లు భరద్వాజ్ తెలిపారు. పాత్రికేయులు సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ ఎన్. నాగేశ్వరరావు, పర్యావరణవేత్త సోహన్ అట్టంగడి,సాహస మహిళ వైశాలి,జె.సి.ఏ. మహిళా విభాగం అధ్యక్షురాలు కలిక తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతుల సాగు భూములకు పట్టాలు చేయాలి

- ఖిల్లా గణపురం నుండి వనపర్తికి మహా పాదయాత్ర చేపట్టిన గిరిజన రైతులు

**వనపర్తి జనవరి 10(ప్రజాక్షేత్రం):**

ఖిల్లా గణపురం మండలంలోని మామిడి మాడ, షాపూర్ రెవెన్యూ గ్రామాల పరిధిలో గల 480 ఎకరాల సాగుభూములను తమ పేరిట పట్టాలు చేయాలని గిరిజన రైతులు ఖిల్లా గణపురం మండల కేంద్రం నుంచి వనపర్తి ఆర్డిఓ కార్యాలయం వరకు శుక్రవారం మహా పాదయాత్ర చేశారు. మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ నేతృత్వంలో సుమారు 24 కిలోమీటర్లు పాదయాత్రగా వచ్చి వనపర్తి ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం





అందజేశారు. 150 సంవత్సరాల నుండి రాజా బహదూర్ కరంచంద్, శ్యామ్ కరణ్ పేరిట ఉన్న భూముల్లో తమ రైతులు వ్యవసాయం చేస్తూ జీవనం గడుపుతున్నారని తెలిపారు. రెవెన్యూ సీలింగ్ యాక్ట్ ప్రకారం గత ప్రభుత్వ హయాంలో ఇద్దరు కలెక్టర్లు సాగు చేసే రైతులకు పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి, సీసీఎల్ఏ కు నివేదికలు పంపారని గుర్తు చేశారు. అలాగే సీలింగ్ యాక్ట్ ప్రకారం 50 ఎకరాల కంటే ఎక్కువ ఉండరాదని భూ యజమానులకు కూడా నోటీసులు పంపారని వారు గుర్తు చేశారు. అయినప్పటికీ రైతులకు నేటికీ పట్టాలు చేయకపోవడం దురదృష్టకరమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట రాములు పుట్ట ఆంజనేయులు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్ మేకల ఆంజనేయులు నందిమల్ల అశోక్ జాత్రు నాయక్ పద్మ నిక్సన్ పరమేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలోని గాంధీజీ ఆంగ్ల పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**నాంపల్లి,జనవరి 10(ప్రజాక్షేత్రం):**

నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఆంగ్ల పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు,విద్యార్థినిలు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగు రంగులతో,ఆటపాటలతో, విద్యార్థుల హరిదాసు వేషాధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటి ముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి,భోగిమంటలు వెలిగించి ఆ మంటల్లో పిడికలు వేసి,ఆ పిడికల భస్మాని నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చేదు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను భోగిమంటల్లో వేయాలని అన్నారు. అదేవిధంగా రేగు పండ్లను నీళ్లల్లో వేసి, ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు





. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని,అందరికి శుభం కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగ రాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు,చిల్కూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- ప్రజాహితం కోసం ఉద్భవించిందే ప్రజాక్షేత్రం.. తాహసిల్దార్ విజయ్ కుమార్ వెల్లడి..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి 11(ప్రజాక్షేత్రం):**

2025 సంవత్సరానికి సంబంధించిన ప్రజాక్షేత్రం దినపత్రిక క్యాలెండర్ ను బంట్వారం మండల తహసిల్దార్ విజయ్ కుమార్ మరియు ఎస్సై శ్రీశైలం చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా హితం కోసం ఉద్భవించిన ఏకైక పత్రిక ప్రజా క్షేత్రమని కొనియాడారు. నిత్యం సమాజంలో జరుగుతున్న అన్యాయాల పైన, అక్రమాలపైన కాలాన్ని ఎక్కుపెట్టాలని సూచించారు. కాగా ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలబడాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్



సిబ్బంది, ఎస్సై.. సిబ్బంది, ప్రజాక్షేత్రం జిల్లా పాత్రికేయులు కే.గోపాల్, పెద్దేముల్ మండలం రిపోర్టర్ రవీందర్, జాజికర్తి.లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోర్మామిడి సుదర్శన్, పి వెంకటన్న, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తోర్మామిడి అచ్యుతంరెడ్డి, పి.అశోక్ కుమార్, పలు ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలి

- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి దరించాలి
- డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని... ఎస్షై శ్రీధర్ రెడ్డి వెల్లడి.



**పెద్దేముల్ జనవరి 11(ప్రజాక్షేత్రం):**

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తూచ తప్పకుండా పాటించాలని పెద్దేముల్ ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని మారేపల్లి గేటు సమీపంలో వాహనాలను తనిఖీలు చేయడం జరిగింది. దీంట్లో భాగంగా ద్విచక్ర వాహనాలపై వెళున్న వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారును నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. దీంట్లో భాగంగా..మద్యం సేవించి వాహనాన్ని నడపొద్దని, తద్వారా ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంటుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ద్విచక్ర వాహనం మీద ముగ్గురు ఎక్కి ప్రయాణం చేయొద్దని ఆదేశించారు. వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడొద్దని హెచ్చరించారు. వాహనాలను అతివేగంగా నడిపించొద్దని స్పష్టం చేశారు. కాగా వాహనాన్ని నడిపేటప్పుడు రోడ్డుకు సవ్య దిశలో మాత్రమే వెళ్లాలని అన్నారు. ఈ క్రమంలో మైనర్ పిల్లలు వాహనలు నడిపించ్చోదన్ని.. తల్లిదండ్రులు వాహనాలను పిల్లలకు ఇవ్వొద్దని అభివర్ణించారు. ఈ మేరకు వాహనాలను తోలే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ ను పొందాలని, లేనియెడల వాహనాన్ని సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్ రెడ్డి, పోలీసులు మురళి, జగన్ తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజల్లో ఉన్నాడా..?

- రాష్ట్రంలో 28 మంది ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం అసంతృప్తి
- వనపర్తి ఎమ్మెల్యే ఏ స్థానంలో ఉన్నాడనే చర్చ
- ప్రజలకు చేరువైనట్లు కాంగ్రెస్ వర్గాల విశ్వాసం
- భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న మరికొన్ని వర్గాలు



**వనపర్తి జనవరి 10(ప్రజాక్షేత్రం):**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రజలకు చేరువలో ఉన్నాడా? ప్రజలతో మమేకమవుతున్నాడా.? ఏ స్థాయిలో ఎమ్మెల్యేకు గుర్తింపు వచ్చిందో అనే చర్చ రాజకీయ వర్గాల్లో ఇప్పుడిప్పుడే మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా 28 మంది ఎమ్మెల్యేలు ప్రజలకు దూరంగా రెడ్ జోన్ లో ఉండటం 37 మంది ప్రజలతో కొద్ది మేర చేరువలో ఆరెంజ్ జోన్ లో ఉండటం మరికొంతమంది ఎమ్మెల్యేలు, మంత్రులు నియోజకవర్గానికి పూర్తిగా దూరంగా ఉన్నట్లు రెడ్ జోన్ లో ఉన్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ ఏజెన్సీతో సర్వే చేయించినట్లు తెలుస్తోంది. ఇందుకు బలాన్ని చేకూర్చేందుకు పలు ప్రధాన పత్రికల్లో వార్తా కథనాలు సైతం ప్రచురితమైన సంగతి తెలిసిందే! ఈ నేపథ్యంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజలతో పూర్తిస్థాయిలో మమేకమయ్యాడా? 50 నుంచి 90% మధ్యలో ఉన్నాడా? లేక 50 శాతానికంటే మెరుగ్గానే ఉన్నాడా? ఇలా ఎవరికి వారు చర్చించుకుంటున్నారు. 2023 ఎన్నికల్లో అనూహ్యంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా తెరపైకి వచ్చి అఖండ విజయం సాధించిన మేఘారెడ్డి ఎమ్మెల్యేల పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్న జాబితాలో ఏ జోన్ లో మన ఎమ్మెల్యే ఉన్నాడని తేట తెల్లం కాకపోవడంతో రాజకీయ విశ్లేషకులు, వనపర్తి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విభిన్న కోణాల్లో లెక్కలు వేసుకుంటుండడం ఆసక్తి రేపుతోంది.



**ఎవరి లెక్క వారిదే**

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజలకు చేరువయ్యాడని ప్రతి కార్యకర్తను, సామాన్య పౌరుడిని సైతం నేరుగా కలిసేందుకు అవకాశం ఇస్తూ వారి సాధక బాధకాలను పంచుకుంటున్నాడని అనునిత్యం ప్రజాక్షేత్రంలో ఉండడం వల్లే నాలుగు ఏళ్ళ తర్వాత వచ్చే ఎన్నికల్లోను ప్రతిపక్ష బీఆర్ఎస్ కు ఎమ్మెల్యే మెగా రెడ్డి అవకాశం ఇవ్వడని సాక్షాత్తు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి లు సైతం వనపర్తి పర్యటనలో అనేక సందర్భాల్లో పునరుద్ఘాటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి గ్రీన్ జోన్ లోని ఉండి ఉంటాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ లో సమన్వయం కుదరని కొందరు నాయకులు, కార్యకర్తలు అక్కడక్కడ కొందరు మేధావులు ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఆశించిన స్థాయిలో ప్రజలకు ఇంకా చేరువ కాలేదని అంటున్నారు. నియోజకవర్గంలోనూ పూర్తిస్థాయిలో సామాన్య ప్రజలు ఆయన ముఖం ప్రత్యక్షంగా ఎరుగరని 'హస్తం' హవా తోనే శాసనసభ ఎన్నికల్లో గెలిచాడని వాదిస్తుండగా కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల సమయంలో తక్కువ సమయం ఉండడంవల్ల ప్రజలను ప్రత్యక్షంగా కలవలేకపోయారని ఎన్నికల్లో గెలిచిన అనంతరం ప్రతినిత్యం మండలాలు, గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నాడని, అహంకార రాజకీయాలకు కాకుండా ఆత్మీయ రాజకీయాలకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుండడం వల్లే విశేష ప్రజాదరణ పొందుతున్నారని అంటున్నారు. రాష్ట్ర ప్రజా ప్రతినిధులుగా ఏలిన వారి కంటే ఎమ్మెల్యే మేఘారెడ్డి జన్మదిన సందర్భంగా ఊరూరా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 559 యూనిట్ల రక్తదానం చేయడం ప్రజలతో మమేకానికి నిదర్శనమని వాదిస్తున్నారు. రాష్ట్రంలో 28 మంది ఎమ్మెల్యేల్లో ఎవరి పనితీరు ఎలా ఉన్నా కాలక్రమంలో స్థానిక సంస్థలు, వచ్చే ఎన్నికల కాలమానమే అసలైన గ్రీన్ జోన్ కు ప్రతీక అని చెబుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్న రహస్య జాబితాలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఏ జోన్ కిందకు వస్తాడు సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మెగారెడ్డిలకే తెలిసే అవకాశం ఉంటుంది. లేదంటే ఎలాగూ కాలక్రమేనా బహిర్గతం అయ్యే అవకాశం కూడా ఉంటుంది.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ఆర్మూర్ జనవరి10(ప్రజాక్షేత్రం)**

అంకాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కి కృతజ్ఞతలుతెలియజేస్తూ 20లక్షలు మంజూరు అయింది అని 10లక్షల రూపాయల తో స్మశాన వాటికకు సీసీ రోడ్డు వేయడం జరుగుతుందని మిగతా పది లక్షలతో సిసి రోడ్లు లేని కాలనీలోకి రోడ్డు వేయడం జరుగుతుందని అంకపూర్ గ్రామానికి ఎమ్మెల్యే ఎల్లవేళలా అండగా ఉంటారని తెలిపారనినాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు సల్ల మోహన్ రెడ్డి,కార్యదర్శి సాగర్,సర్బిర్యల్ రాజా రెడ్డి,బద్దం నర్సారెడ్డి,పైడి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హెూలీ ట్రినిటీ పాఠశాలలో ముగ్గుల పోటీలు



**జనవరి10. (ప్రజా క్షేత్రం ): నందిపెట్:**

మండలంలోని హెూలీ ట్రినిటీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే రంగోలి పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. నేటి నుండి 18 వ తేదీ వరకు సెలవులు ఉన్న కారణంగా విద్యార్థులు గాలిపటాలను జాగ్రత్తలు పాటించి ఎగురవేయాలని, విద్యార్థుల తల్లిదండ్రులు పండుగ సమయంలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కరస్పాండెంట్ ప్రేమ్ సాగర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మండల తహసీల్దార్




**వలిగొండ,జనవరి 10 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మచ్చగిరి లక్ష్మనసింహస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు శ్రీ స్వామి వారు ఉత్తర ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ ప్రత్యేక పర్వదినం పురస్కరించుకొని వలిగొండ మండల తహసీల్దార్ పి శ్రీనివాసరెడ్డి,వలిగొండ ఎస్సై యుగంధర్‌గౌడ్ సకుటుంబం సమేతంగా సందర్శించి లక్ష్మనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహర్దనికారి సల్వాది మోహన్ బాబు,ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి,ధర్మకర్తలు గుండు జగన్మోహన్ రెడ్డి,అరూర్ వెంకటేష్, కొడితల కరుణాకర్, అర్చక స్వాములు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ, అసైన్డ్ భూముల కబ్జాపై రెవెన్యూ అధికారుల మౌనం ఎందుకు?

- ప్రభుత్వ,అసైన్డ్ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులకు లేదా?

**కొండాపూర్,జనవరి 10 (ప్రజాక్షేత్రం):**



గత నాలుగు ఐదు నెలల నుండి కొండాపూర్ మండల వివిధ దినపత్రికలో అసైన్డ్ భూముల కబ్జాపై వార్తలు ప్రచురించినా.. రెవెన్యూ అధికారులు మాకేం సంబంధం లేనట్టు మౌనం పాటిస్తున్నారు. ప్రభుత్వ,అసైన్డ్ భూముల్లో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు,నాళాలు కబ్జా,నక్ష బాటలు కబ్జా,ప్రభుత్వ భూములు పట్టాగా మార్చి రిజిస్ట్రేషన్లు చేస్తున్న,అసైన్డ్ భూముల్లో వెంచర్లు చేస్తున్న ఆధారాలతో సహా దినపత్రికలలో వార్తలు ప్రచురిస్తే మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మనసాన్పల్లి,మాందాపూర్,శివన్న గూడెం, గ్రామ ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాట్లు చేస్తున్న రెవెన్యూ అధికారులు మండల స్థాయి నుండి జిల్లా అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.అసైన్డ్ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులకు ఉండగా దానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు.

## నాంపల్లి ప్రభుత్వ కళాశాలలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవాలు నిర్వహణ






**నాంపల్లి,జనవరి 10(ప్రజాక్షేత్రం):**

నాంపల్లి మండల కేంద్రము లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాలను పురస్కరించుకొని ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ముత్యం వెంకన్న మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద ఆలోచనలు, ప్రవచనాలు,మరియు జీవిత శైలిలోని విలువలు యువతకు మార్గదర్శకంగా నిలిచాయి. ఆయన సందేశాలు మన సంస్కృతిని, ఆధ్యాత్మికతను, మరియు జాతీయతను నొక్కి చూపించాయని అన్నారు. స్వామి వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షులు కర్నాటి శ్రీహరి మాట్లాడుతూస్వామి వివేకానంద నిరంతరం "లేవండి మేల్కొనండి లక్ష్యం చేరేవరకు విశ్రమించకండి" అని పిలుపునిచ్చారు. ఈ సందేశం ప్రతి ఒక్కరి జీవితానికి ప్రేరణగా నిలుస్తుంది.స్వామి వివేకానంద జయంతిని "జాతీయ యువజన దినోత్సవం"గా జరుపుకోవడం, యువతకు ఆయన ఆత్మవిశ్వాసం,పట్టుదల,మరియు నైతిక విలువలను చేరువ చేసే మంచి అవకాశంగా భావించాలని తెలిపారు.అనంతరం వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద ఉత్సవ సమితి సభ్యులు నాంపల్లి శివ, కళాశాల అధ్యాపకులు రజినీకాంత్,శ్రీనివాస్,సైదులు,ముత్యాలు, ప్రసన్నలత,శైలజ,సమతా, కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ అధికారి శిరీష,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సందీప్,జయ శంకర్ నేత,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా చేవెళ్ల అయ్యప్ప దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం



**చేవెళ్ల, జనవరి10 (ప్రజాక్షేత్రం):**

శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిలాష్, శ్రావణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ అయ్యప్ప దేవస్థానకానికి వచ్చిన స్వాములకు చేవెళ్ల ప్రాంత ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- పేద ప్రజల ఆరోగ్యానికి ఆసరాగా నిలుస్తున్న సిఎంఆర్ఎఫ్
- చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య
- పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కాలే యాదయ్య, వెలుగంటి మధుసూదన్ రెడ్డి




**చేవెళ్ల, జనవరి10(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య నవాబ్ పేట్



మండల కేంద్రంలోని(ఎంపిడిఓ) కార్యాలయంలో నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 3,91,000/- రూపాయలు మూడులక్షల తొంబైఒక్కవెయ్యి విలువ గల 14 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ (సి ఎం ర్ ఫ్) చెక్కులను పంపిణీ చేశారు. మరియు షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో నూతనంగా ప్రారంభించిన ఆరోగ్య హాస్పిటల్ ను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య కలిసి ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో షాబాద్ దర్శనం, మల్లేష్, చంద్రశేఖర్, రాజు గౌడ్, మహేందర్, జనార్ధన్ రెడ్డి, రవీందర్ నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, హాస్పటల్ సిబ్బందులు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారులు బాధిత మహిళ వరమ్మకు న్యాయం చేయాలి

- నవాబ్ పేట్ ఎస్ఐ పైన చర్య తీసుకోవాలి
- చర్యలు లేనిపక్షంలో ఎస్ఐ పైన చర్య కొరకు మహిళా కమిషన్లో ఫిర్యాదు
- పోరాటాన్ని ప్రకటిస్తాం ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి వై గీత

**నవాబ్ పేట, జనవరి10(ప్రజాక్షేత్రం):**

క్లబ్బు ఫంక్షన్ హాల్ లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా (పిఓడబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి వై గీత, (ఏఐడిడబ్ల్యుఏ) జిల్లా కార్యదర్శి అనసూయ,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య, జన




విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి పి యాదగిరి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై మహేందర్ బి మల్లేష్, నాయకులు రాములు, పిడిఎస్యు జిల్లా నాయకులు గోపాల్, ప్రభాస్, గిరిజన సంఘం నాయకులు శ్రీనివాస్ నాయక్, అంబేద్కర్ సంఘం నాయకులు ఆనంద్, తదితరులు మాట్లాడుతూ నవపేట పోలీస్ స్టేషన్ లో జరిగిన సంఘటన పట్ల జిల్లా ఎస్పీ స్పందించి సమగ్రమైన విచారణ జరిపించి వెంటనే చర్యలు తీసుకోవాలని పేదలు మహిళలు పోలీస్ స్టేషన్కు పోవాలంటే విశ్వాసం కలిగేలాగా నమ్మకం కల్పించాలని అన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్స్

1. వరమ్మకు న్యాయం చేయాలి.
2. ప్రత్యర్థుల నుండి ఆమెకు రక్షణ కల్పించాలి.
3. నవపేట్ ఎస్సై పైన చర్య తీసుకోవాలి.పై విషయాల పట్ల వారం రోజుల్లో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని లేని పక్షాన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో న్యాయ పోరాటాన్ని ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్, నవీన్ కుమార్, లక్ష్మయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## బేయర్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**సిరివెళ్ల,జనవరి 10(ప్రజాక్షేత్రం):**

సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో బహుళ జాతి సంస్థ బేయర్ కంపెనీ ఆధ్వర్యంలో కోటపాడు గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా రైతుల కుటుంబాలు ఆనందోత్సవంతో పాల్గొన్నారు. బేయర్ కంపెనీ రైతాంగానికి తోడుగా ఎన్నో సేవలు మరియు వ్యవసాయంలో సలహాలు నూతన ఉత్పాదనలు అందిస్తూ ఎప్పుడు రైతులకు సహాయపడుతుందని ఆ గ్రామ రైతులు తెలియజేశారు.ఈ సందర్భంగా ముగ్గుల పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు కూడా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంపెనీ సీసీఎం మంజునాథరెడ్డి మరియు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంజునాథ రెడ్డి మాట్లాడుతూ బేయర్ కంపెనీ రైతులకు అందుబాటులో ఉంటుందని మంచి ఉత్పత్తులు వాడి మంచి దిగుబడి పొందాలని కోరుకుంటున్నాను అని వారు తెలియజేశారు.

## ఊరపాక మల్లమ్మ , బుషిపాక కృష్ణయ్యల మృతి బాధాకరం

- ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి.





**లింగోటం,జనవరి 10(ప్రజాక్షేత్రం):**

నాంపల్లి మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన ఊరపాక మల్లమ్మ ,బుషిపాక కృష్ణయ్య అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న నాంపల్లి మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి మరియు ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి,లింగోటం గ్రామానికి చేరుకొని ఇరువురి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అంత్యక్రియల కొరకు ఇరు కుటుంబాలకు చెరోరూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెక్కం రమేష్,గడ్డి పుల్లయ్య,మరగోని యాదయ్య, కడారి శ్రీను,దుబ్బ ముత్తయ్య,కొమ్ము రామస్వామి,దుబ్బ పెద్ద యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం మండల కేంద్రంలో అభయ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి





**నారాయణపురం,జనవరి 10(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లాలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణ పురం గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన సుమారు 40 మంది గ్రామీణ మహిళల సాధికారత కోసం 90 రోజుల ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు లింగుస్వామి ప్రారంభించారు. అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర స్వామిజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగ స్వామి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాల కృష్ణ, కేంద్ర సంచాలకులు, లావణ్య,గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.రేగల్ రెక్స్ నార్డ్ వారి సి ఎస్ ఆర్ నిధులతో ఉచితంగా టూల్ కిట్స్ మరియు కుట్టు మిషన్లు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహిళలందరూ ఈ అవకాశాన్ని శ్రద్ధగా,గైర్హాజరు కాకుండా వచ్చి నేర్చు కోవాలి అని చెప్పడం జరిగింది. అక్కడి మహిళల తో మాట్లాడిన స్వామీజీ వారి స్థితి గతులు చూసి చలించి పోయి, కల్పించిన సేవా కేంద్రం ద్వారా మహిళలు ఉపాధి శిక్షణ పొందాలని చెప్పారు.అభయ అనందనిలయం, ఇబ్రహింపట్నం గ్రామం లో గ్రామీణ యువతకు ఉచిత వసతి భోజన సదుపాయం కల్పించి చదువుకోని, ఉద్యోగం లేని వారికి ఉపాధి ఉపాధి శిక్షణ కల్పిస్తుందన్నారు.

# వైకుంఠ ఏకాదశి’ సందర్భంగా శ్రీవారి సన్నిధిలో ప్రముఖులు

**తిరుమల జనవరి 10(ప్రజాక్షేత్రం):**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజామున అభిషేక సేవ అనంతరం అధికారులు తెల్లవారుజామున 3:45 గంటల నుంచి దర్శనానికి అనుమతించారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులతో పాటు తమ ప్రార్థనలు చేసేందుకు ఆలయాన్ని సందర్శించారు. వేంకటేశ్వరుని ఆశీస్సులు కోరిన వారిలో ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ కూడా ఉన్నారు. అంతేకాకుండా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రయ మరియు శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, రాష్ట్ర మంత్రులు అనిత, పార్థసారథి, సవిత, నిమ్మల రామానాయుడు ఆలయాన్ని సందర్శించారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నందమూరి రామకృష్ణ, వసుంధర (నందమూరి బాలకృష్ణ భార్య), నందమూరి సుహాసిని సహా నందమూరి కుటుంబ సభ్యులు కూడా దర్శనానికి హాజరయ్యారు.వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా ప్రార్థనలు చేయడానికి భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాల అంతటా, ప్రత్యేకంగా విష్ణుమూర్తికి అంకితం చేయబడిన దేవాలయాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయాల్లో దర్శనం కోసం పెద్ద సంఖ్యలో జనాలు తమ వంతు కోసం ఎదురుచూస్తున్న దృశ్యాలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో, తిరుపతిలోని ప్రసిద్ధ తిరుమల ఆలయానికి ఆలయ ప్రాంగణం చుట్టూ శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ పండుగ భక్తులు వేంకటేశ్వరుని దీవెనలు పొందేందుకు, ప్రార్థనలు చేయడానికి ఒక ముఖ్యమైన సందర్భం. అదేవిధంగా తమిళనాడులోని హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. అలాగే, శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామి ఆలయం, కాంచీపురంలోని దివ్యదేశం శ్రీ అష్టబుజాకర పెరుమాళ్ ఆలయంలో కూడా ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీరంగం ఆలయ ప్రధాన అర్చకుడు సుందర్‌భట్టార్ మాట్లాడుతూ శ్రీరంగం భూలోక వైకుంఠంగా పిలువబడుతుందని, అంటే భూమిపై స్వర్గం అని అన్నారు. “ఈ రోజు అత్యంత సంతోషకరమైన రోజు... శ్రీరాగం ఆలయం వైకుంఠ ఏకాదశికి చాలా ప్రత్యేకం. ఈ రోజు ‘స్వర్గవాసం’ రోజు... ఈ రోజున, మేము భగవంతుడు నారాయణుని పాద పద్మాలకు శరణాగతి చేస్తాము. “ మరో పూజారి శ్రీనివాసన్ ప్రకారం, వైకుంఠ ఏకాదశి 22 రోజుల పాటు జరిగే పండుగ.ఒక సంవత్సరంలో 24



ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే ‘మార్గం’ మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందని పురణాలు చెబుతున్నాయి. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు.

# కల్లులో ఎలుకల మందు కలిపి కోడలికి తాగించిన అత్త..

- పోలీసుల విచారణలో అసలు విషయం బయటకు
- తరచూ గొడవ పడుతుందని అత్త స్వయాన కోడలికి కల్లులో ఎలుకల మందు కలిపి తాగించి హత్య చేసిన ఘటన
- శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంజపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది

**శంషాబాద్ జనవరి 10(ప్రజాక్షేత్రం):**

తరచూ గొడవ పడుతుందని అత్త స్వయాన కోడలికి కల్లులో ఎలుకల మందు కలిపి తాగించి హత్య చేసిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంజపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం రామంజపూర్ గ్రామానికి చెందిన మూడవత్ ధూళి(38)గత రెండు నెలల క్రితం ఇంట్లో నుంచి వెళ్లి కనిపించకుండా పోయిందని, భర్త మూడవత్ సురేష్ ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా గురువారం మృతురాలి అత్త అయిన మూడవత్ తులసిని అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో పోలీసులు విచారించగా హత్య చేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకుంది.తన కోడలు మూడవత్ ధూళి తరచూ తనతో గొడవ పడుతుందని అత్త తులసి మనసులో పెట్టుకుంది. అత్త కొంతకాలంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సాతంరాయ్ గ్రామంలో ఒక తోటలో పనిచేస్తుంది. అయితే అత్త వద్దకు



వచ్చిన మూడవత్ ధూళిని అత్త మాయమాటలు చెప్పి కల్లు దుకాణానికి తీసుకెళ్లి పథకం ప్రకారం ముందే ఎలుకల మందు తీసుకొని కల్లులో కలిపి మూడవత్ ధూళికి తాగించి హత్య చేసి కల్లు దుకాణానికి సమీపంలో ఉన్న మట్టి కుప్పలో పాతిపెట్టినట్లు నిందితురాలు నిజం ఒప్పుకోవడంతో మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని, హత్య చేసిన నిందితురాలు మూడవత్ తులసిపై కేసు నమోదు చేసి శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

## హరీష్ అరెస్ట్ విషయంలో హైకోర్టు ఆదేశం



- మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును అరెస్టు చేయవద్దన్న మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టును పొడిగించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి గాదగోని చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసుపై తాజాగా హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని చక్రధర్ గౌడ్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు హరీశ్‌రావును అరెస్టు చేయవద్దనే ఉత్తర్వులను పొడిగించింది. హరీశ్‌రావు మంత్రిగా ఉన్న సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని, తనపై బెదిరింపులకు పాల్పడ్డారని గత నెల 1వ తేదీన సిద్దిపేటకు చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారి, కాంగ్రెస్ నేత గాదగోని చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో హరీశ్‌రావుపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని, తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని హరీశ్‌రావు అప్పట్లో హైకోర్టును ఆశ్రయించారు. హరీశ్‌రావు పిటిషన్‌పై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఆయన్ను అరెస్టు చేయరాదని పోలీసులను ఆదేశించింది. హరీశ్‌రావుపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోరాదని కూడా పంజాగుట్ట పోలీసులకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. హరీశ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీచేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆయనను ఆదేశించింది.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు షాక్ ఇచ్చిన బీజేపీ..

- అందరి కంటే ముందే..



**హైదరాబాద్ జనవరి 10(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని
ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిజామాబాద్- ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ గ్రాడ్యుయేట్ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును బీజేపీ ఖరారు చేసింది. నిజామాబాద్?-అదిలాబాద్- కరీంనగర్- మెదక్-టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కోమరయ్య పేరును ప్రకటించింది.




ప్రజాక్షేత్రం

శనివారం 11 జనవరి 2025

# బాలకృష్ణతో నటించడం అదృష్టం : ప్రగ్య జైస్వాల్‌ల



ఇందులో నా పేరు కావేరి. అభినయానికి ఆస్కారమున్న డీ గ్లామరస్ రోల్. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌గా తీసుకొని చేశాను. దర్శకుడు బాబీ ఈ పాత్రను అద్భుతంగా డిజైన్ చేశారు.' అని కథానాయిక ప్రగ్య జైస్వాల్ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ కొల్లి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన చిత్రం 'డాకు మహారాజ్'. ఈ సినిమాలో వన్ ఆఫ్‌ది హీరోయిన్‌గా నటించింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా ఈ నెల 12న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ప్రగ్యా విలేకరులతో ముచ్చటించింది. 'బాలకృష్ణగారితో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా. 'అఖండ'తో నా కెరీర్ మలుపు తిరిగింది. ఇప్పుడు 'డాకు మహారాజ్' లాంటి గొప్ప సినిమాలో మళ్లీ ఆయనతో కలిసి నటించే భాగ్యం దొరికింది' అంటూ ఆనందం వెలిబుచ్చింది ప్రగ్య జైస్వాల్. దర్శకుడు బాబీ ఈ కథ చెప్పినప్పుడే పెద్ద హిట్ అవుతుందని నమ్మానని, నిర్మాత నాగవంశీ పాషన్‌తో సినిమా నిర్మించారని ప్రగ్య పేర్కొన్నారు. జనవరి 12 తన పుట్టినరోజు అని, అదేరోజు 'డాకు మహారాజ్' విడుదల అవుతుండటం సంతోషంగా ఉందని ప్రగ్యా జైస్వాల్ పేర్కొంది.

# బీచ్‌లో ఛిల్ అయిన అలియాభట్



గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్. గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..? ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్.

బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడింది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటో లు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. అలియాభట్ ప్రస్తుతం అల్ఫా, లవ్ అండ్ వార్ సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.


### గేమ్ ఛేంజర్ బెనిఫిట్ షోలపై

# హైకోర్టు అసంతృప్తి

గేమ్ ఛేంజర్ టికెట్ రేట్లతో పాటు బెనిఫిట్ షోలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు నేడు విచారణ జరిగింది. పుష్ప 2 ది రూల్ సినిమాకు సంబంధించి సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మరవకముందే మరో సినిమాకు బెనిఫిట్ షోలు అనుమతినివ్వడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దని చెప్పి మళ్లీ ప్రభుత్వమే అనుమతి ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించింది. ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్ షోలకు అనుమతించొద్దని తెలిపింది. అంతేగాకుండా నిర్మాతలు భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి అన్యాయంగా వసులు చేయడం సరికాదని తెలిపింది. అలాగే అర్ధరాత్రి 1 గంటల తర్వాత సినిమా షోలకి పర్మిషన్ ఇవ్వడంపై పునఃసమీక్షించాలని కోరింది. ఈ మేరకు హెూంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తను ఆదేశించింది. ఈ కేసుపై తదుపరి విచారణను జనవరి 24కి వాయిదా వేసింది.




# మరోసారి ప్రేక్షకుల ముందుకు ఆదిత్య ఓం



లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు ఆదిత్య ఓం. ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ యాక్టర్ 2023లో నాతో నేను సినిమాలో కీలక పాత్రలో నటించాడు. 2024లో పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కూడా అయిన ఈ నటుడు ప్రస్తుతం బందీ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించనున్నాడు. కార్పోరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తుండగా.. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది..? అతడు ప్రకృతిని ఎలా కాపాడుతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని మేకర్స్ వెల్లడించారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించబోతున్నారని తెలియజేశారు. ఈ చిత్రానికి తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నాడు. గల్లీ సినిమా బ్యానర్‌పై వెంకటేశ్వర్ రావు దగ్గు, తిరుమల రఘు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# డిటెక్టివ్‌గా మమ్ముట్టి

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు. తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మమ్ముట్టి సొంత ప్రొడక్షన్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి ట్రైలర్‌ను వదిలారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే.. మమ్ముట్టి ఇందులో డొమినిక్ అనే డిటెక్టివ్ పాత్రలో నటించబోతున్నాడు. ఆసుపత్రిలో దొరికిన లేడీస్ పర్సుకి సంబంధించి ఈ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తప్పిపోయిన ఆ లేడీస్ పర్స్ ఎవరిది అని డొమినిక్ కనిపెట్టాడా.. ఇంతకీ ఆ పర్స్‌లో ఏముంది.. ఈ పర్స్‌కి మర్డర్స్‌కి సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. డా.నీరజ్ రాజన్ ఈ సినిమాకు కథను అందిస్తుండగా.. గోకుల్ సురేష్ , సుస్మితా భట్ , విజి వెంకటేష్ , వినీత్ , విజయ్ బాబు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్నారు.




Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330